ఏప్రిల్ 19, 2004

## నాణేలను తూకంపై తీసుకోమని బ్యాంకులకు సలహా

చలామణీలో ఉన్న మరియు లేని నాణేలను, ప్రభుత్వరంగ, ప్రైవేటురంగ బ్యాంకుల కౌంటర్లలోనూ, రిజర్వు బ్యాంకు కౌంటర్లలోనూ ప్రజలు సమర్పించవచ్చును. ఈ బ్యాంకులు, భారతీయ రిజర్వు బ్యాంకు వీటిని తూకం ద్వారా, బరువును బట్టి తీసుకుంటాయి.

5 పైసలు, 10 పైసలు, 20 పైసల అల్యూమినియం నాణేలను, 10 పైసల అల్యూమినియం బ్రాంజ్, స్టెయిన్‌లెస్ స్టీలు నాణేలు, 25 పైసల, 50 పైసల, ఒక రూపాయి క్యూప్రోనికెల్ నాణేలను తూకం ద్వారా స్వీకరించమని ముంబయిలో గల ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకులను కోరింది. ప్రజలు ఇటువంటి నాణేలను డినామినేషన్‌లవారీగా, తయారీలో ఉపయోగించిన లోహాల వారీగా, వంద నాణేల చొప్పున పాలితిన్ సంచులలో ఉంచి సమర్పించవలసిందిగా రిజర్వు బ్యాంకు కోరింది. ప్రస్తుతం చలామణీలో ఉన్న 25 పైసల, 50 పైసల మరియు ఒక రూపాయి నాణేలను మరియూ 2 రూపాయల, 5 రూపాయల క్యూప్రోనికెల్ నాణేలను స్వీకరించడానికి కూడా ఇటువంటి ఏర్పాట్లే చేయడం జరిగింది.

**అల్పనా కిల్లావాలా**

చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన ః 2003 - 2004/1241